క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో చండీ హోమం

గుడ్లవల్లేరు: వేమవరం శ్రీ కొండలమ్మ ఆలయ ప్రాంగణంలో పౌర్ణమి ప్రత్యేక పూజలను మంగళవారం వేద పండితులు నిర్వహించారు. అనంతరం చండీ హోమాన్ని వేద మంత్రచ్చరణ నడుమ చేపట్టారు. పౌర్ణమిని పురస్కరించుకుని అమ్మవారి భక్తుల సర్వ శ్రేయస్సు, ఆయురారోగ్యా ఐశ్వర్య అభివృద్ధికి ఈ హోమాన్ని చేపట్టారు. భక్తులు తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ ఈఓ సురేష్, చైర్మన్ శేషం గోపి, ధర్మకర్తలు కొమ్మనబోయిన రవిశంకర్, వల్లూరు వెంకట్రావు పాల్గొన్నారు.

గజ వాహనంపై ఊరేగిన శ్రీనివాసుడు



గుడ్లవల్లేరు: డోకిపర్రు భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి దేవస్థాన వార్షికోత్సవాల సందర్భంగా మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (మెయిల్) మేనేజింగ్ డైరెక్టర్, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వెంకట కృష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో మంగళవారం స్వామివారు గజ వాహనంపై వీధుల్లో విహరించారు. స్వామివారిని భక్తులు దర్శించుకుని ప్రసాదాలను స్వీకరించారు. గ్రామ మాజీ సర్పంచి పురిటిపాటి వీరారెడ్డి, విజయలక్ష్మి దంపతులు, కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దత్త జయంతి



పామర్రు: స్థానిక సాయినగర్‌లోని శ్రీషిర్డి సాయిబాబా ఆలయంలో దత్తజయంతి మంగళవారం నిర్వహించారు. తొలుత ఆలయంలో బాబా వారికి కాగడా హారతితో కార్యక్రమాలను ప్రారంభించారు. బాబాకి అభిషేకాలను నిర్వహించారు.అనఘాష్టమివ్రతాలను చేయించారు. మధ్యాహ్న హారతి నిర్వహించి భక్తులను తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. భక్తులకు అన్న ప్రసాదాన్ని అందజేశారు. ఆలయంలో పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకుడు పావులూరి శర్మ ఆధ్వర్యంలో నిర్వహించామని ధర్మకర్త వినోద్ తెలిపారు. బొమ్మారెడ్డి రామకృష్ణారెడ్డి, సాంబశివరావు, సాయి పాల్గొన్నారు.
మండవల్లి: మండలంలోని లోకుమూడి దత్తాశ్రమం, స్థానిక షిర్డీ సాయిబాబా ఆలయాల్లో మంగళవారం ఘనంగా దత్త జయంతి నిర్వహించారు. గణపతి సచ్చిదానంద స్వామీజీ దివ్య ఆశీస్సులతో దత్తాశ్రమంలో ఆశ్రమ ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ గురజాడ ఉదయ్‌శంకర్ ఆధ్వర్యంలో దత్తజయంతి జరిగింది. పంచామృతం ,తైలాభిషేకాలునిర్వహించారు. దత్తా శ్రమం, షిర్డీ సాయిబాబా ఆలయాల్లో భారీ అన్నసమారాధనలు నిర్వహించారు. గుడివాడ చిట్టిబాబు, యిన్నా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వైభవంగా పూజలు

ముదినేపల్లి రూరల్: సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్లోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ షష్ఠి ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి త్రిశూలేశ్వరస్వామికి మంగళవారం ఆలయ ప్రధాన అర్చకుడు తోలేటి వీరభద్రశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. సహాయ కమిషనర్ నేల సంధ్య, ఉత్సవ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

బోనస్ పంపిణీ

పామర్రు: స్థానిక పాల ఉత్పత్తి దారులకు బోనస్ పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. పాల కేంద్ర అధ్యక్షుడు బొమ్మారెడ్డి కృష్ణారెడ్డి, రూట్ సూపర్‌వైజర్ కైలా రమేష్‌బాబులు బోనస్ అందజేశారు. వారు మాట్లాడుతూ కేంద్రంలోని 251 మంది సభ్యులకు అదనపు బోనస్‌గా రూ.2,90,850 అందజేశామన్నారు. తాళ్ల అంజిరెడ్డి కేంద్రంలో అధిక పాలు పోసి రూ.13,894 తీసుకుని ప్రథమ స్థానంలో ఉండగా దేవనబోయిన కృష్ణంరాజు రూ.12,727 తీసుకుని ద్వితీయ స్థానంలో ఉన్నారన్నారు. కేంద్రం వేతన కార్యదర్శి ఆరేపల్లి శ్రీహరి, స్థానిక పీఏసీఎస్ అధ్యక్షుడు బొమ్మారెడ్డి నారాయణరెడ్డి, సభ్యులు బొమ్మారెడ్డి మాధవరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.
గుడ్లవల్లేరు: ఉలవలపూడికి చెందిన 28 మంది పాల ఉత్పత్తిదారులకు రూ.22,750 విలువైన బోనస్ చెక్కులను యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు చేతుల మీదుగా మంగళవారం అందజేశారు.స్థానిక పాల శీతలీకరణ కేంద్ర మేనేజర్ తోట సత్యనారాయణ, సర్పంచి పామర్తి భాస్కరరావు పాల్గొన్నారు.

5న సవరించిన ఓటర్ల జాబితా విడుదల



గుడివాడ టౌన్: సవరించిన ఓటర్ల జాబితాను జనవరి 5న విడుదల చేస్తామని ఆర్డీఓ పి.పద్మావతి తెలిపారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనవరి 5 తర్వాత కొత్త ఓట్లు చేర్చడానికి అవకాశం ఉంటుంది తప్ప పోలింగ్ బూత్‌ల మార్పులు, తప్పుల సవరణకు అవకాశం ఉండదన్నారు. రాజకీయ పార్టీలు అధికారులకు సహకరించాలని ఆమె కోరారు. తహసీల్దార్ కె. ఆంజనేయులు, వైఎస్సార్ సీపీ, సీపీఎం, టీడీపీ ప్రతినిధులు కె.అంజనేయ ప్రసాదు, ఆర్ సీపీ రెడ్డి, ఎం.రమేష్, తులసీరామ్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్రా

- సచివాలయాల పరిధిలో ప్రారంభమైన ఆటలు
- పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు
- ఉత్సాహంగా పాల్గొన్న క్రీడాకారులు
- ఆసక్తిగా తిలకించిన క్రీడాభిమానులు



మొవ్వలో బౌలింగ్ చేస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్



కలిదిండి ఉన్నత పాఠశాలలో పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

పమిడిముక్కల: పామర్రు, గుడివాడ, కైకలూరు నియోజకవర్గాల సచివాలయాల పరిధిలో 'ఆడుదాం ఆంధ్రా' క్రీడాపోటీలు మంగళవారం ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. పమిడిముక్కల మండలంలో తాడంకి హైస్కూలులో పోటీలను ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం గర్వించతగ్గ క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్ష వెలిబుచ్చారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభించి మ్యాచ్‌లు తిలకించారు. పార్టీ నాయకులు యేనుగ మస్తాన్‌రావు కబడ్డీ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ప్రతిభను గుర్తించి, మట్టిలోని మాణిక్యాలను వెలికితీసేందుకు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధి పథక ఏపీడీ నాంచారరావు, ఎంపీడీఓ విఠల్‌పాల్, తహసీల్దార్ రాజ్యలక్ష్మి, సర్పంచ్ జంపాన ధనలక్ష్మి, ఎంపీటీసీలు కూచిపూడి శ్రీలక్ష్మి, మేరుగ లక్ష్మి, రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంభపు రాంబాబు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీలు గంజాల సీతారామయ్య, కొడమంచిలి మహేష్, మండల పార్టీ అధ్యక్షుడు యలమంచిలి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్రతో క్రీడా విప్లవం –ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు: ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా క్రీడా విప్లవానికి సీఎం జగన్ మోహన్‌రెడ్డి నాంది పలికారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) చెప్పారు. ఆటపాక నిమ్మగడ్డ నాగభూషణం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ పోటీల ద్వారా ప్రతిభావంతులైన క్రీడాకారులు వెలుగులోకి వస్తారన్నారు. ఎంపీడీవో వి.ఉమామహేశ్వరరావు, ఎంపీపీ అడవి కృష్ణ, బలే నాగరాజు, మహమ్మద్ జహీర్, చెరుకువాడ బలరామరాజు, ఆటపాక సర్పంచ్ తలారి మణిమ్మ, మంగినేని రామకృష్ణ, తమ్మిశెట్టి లక్ష్మి, షేక్ రఫీ, కూనవరపు సతీష్, నిమ్మల సాయి, తహసీల్దారు బి.మురళీకృష్ణ, ఎంఈవోలు రామారావు, శ్రీనివాసరావు, సచివాలయ సెక్రటరీలు, సిబ్బంది, వలంటీర్లు, పీఈటీలు పాల్గొన్నారు.

ఉత్సాహంగా 'ఆడుదాం ఆంధ్రా'

మండవల్లి: మండలంలోని భైరవపట్నం ఆర్సీఎం చర్చి వద్ద ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రత్తిపాడు సర్పంచ్ బేతపూడి యేసోబురాజు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రమంతటా క్రీడాపోటీలు నిర్వహించి ప్రతిభావంతులను గుర్తించడం అభినందనీయమన్నారు. తక్కెళ్లపాడు సచివాలయ కార్యదర్శి ముదినేని కొండలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, జగదీష్ పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు: రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంతో యువతలో ఉత్తేజాన్ని నింపుతుందని ఎంపీడీఓ డి.శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని 17 గ్రామ సచివాలయాల్లో ఆటల పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ అబ్దుల్ రెహ్మాన్ సుల్తానా, ఎంఈఓ జి.గోపాలరావు, ఏఏఎంఎం అండ్ వీవీఆర్ఎస్ఆర్ హైస్కూల్ డైరెక్టర్ నారాయణం శ్రీనివాసమూర్తి, సర్పంచులు మేడేపల్లి రవికుమార్, కోటప్రోలు నాగు, ఉప సర్పంచి త్రిపురనేని సురేష్, పీఏసీఎస్ అధ్యక్షుడు దుగ్గిరాల శేషుబాబు తదితరులు పాల్గొన్నారు.

పామర్రు: స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఆడుదాం ఆంధ్రా పోటీలను పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, జెడ్పీటీసీ కె.స్వరూపరాణి మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, ఎంపీటీసీలు తాడిశెట్టి శ్రీనివాసరావు, పీ రత్నకుమారి, కాకొళ్లు రాజ్యలక్ష్మీ, కె. నాగమల్లేశ్వరరావు, వెంకటేశ్వరమ్మ, గ్రామ సర్పంచ్ కె. కస్తూరి, ఉప సర్పంచ్ డి.బాల వెంకటేశ్వరరెడ్డి, తహసీల్దార్ వీవీ భరత్‌రెడ్డి, ఎంపీడీవో వై.రామకృష్ణ, ఎంఈవో-2 పద్మవాణి, ఎస్ఐ ప్రవీణ్ కుమార్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి అప్పికట్ల జవహర్‌బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ డీ ఆనంద్‌రెడ్డి, హైస్కూల్ సిబ్బంది, గ్రామ కార్యదర్శులు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

పమిడిముక్కల: మండలంలోని అన్ని సచివాలయాల్లో ఆడుదాం ఆంధ్రా పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. హనుమంతపురం హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డెరెక్టర్ శొంఠి వెంకటేశ్వరరావు, సర్పంచ్ కలపాల రాంబాబు, వైస్ ఎంపీపీ కొడమంచిలి మహేష్, పార్టీ నాయకులు యేనుగ మస్తాన్‌రావులు కబడ్డీ ఆడి పోటీలను ప్రారంభించారు.

క్రీడలతో మానసికోల్లాసం..

తోట్లవల్లూరు: క్రీడలతో మానసికోల్లాసంతోపాటు మంచి ఆరోగ్యం లభిస్తుందని తోట్లవల్లూరు ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ జొన్నల రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. 'ఆడుదాం ఆంధ్రా' ఆటల పోటీలు వల్లూరుపాలెం, తోట్లవల్లూరు, పెనమకూరు జెడ్పీ పాఠశాలల్లో పండుగ వాతావరణంలో మంగళవారం వారు ప్రారంభించారు. సర్పంచ్ పెనుమత్స రాధిక, ఎంపీడీఓ తుంగల స్వర్ణలత, తహసీల్దార్ కుసుమకుమారి, వైస్ ఎంపీపీ మెల్లంపల్లి వెంకటేశ్వరరావు, పాములలంక, పెనమకూరు, కుమ్మమూరు సర్పంచ్‌లు శీలం రమేష్, నందేటి గంగాభవాని, బొమ్మారెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ఎంపీటీసీలు మరీదు మధుబాబు, కాసరనేని అనూరాధ, ఎంఈఓ-2 సురేష్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యలమర్రు(పెదపారుపూడి): మండలంలోని యలమర్రు హైస్కూల్‌లో ప్రభుత్వం ఆధ్వర్యంలో మంగళవారం 'ఆడుదాం ఆంధ్రా' పోటీలను ఎంపీపీ గోగం సురేష్ ప్రారంభించారు. మండల ఎస్ఐ నాగకల్యాణి కొద్ది సేపు కబడ్డీ ఆడారు. ఈకార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ వెలగల పద్మ, ఎంపీటీసీ జాజుల శ్రీనివాసరావు, తహసీల్దార్ వి.నాగభూషణం, ఎంపీడీవో టీ సీతామహాలక్ష్మి, ఎస్ఐ పల్లా నాగకల్యాణి, పార్టీ మండల కన్వీనర్ గోళ్ళ సోమేశ్వరరావు, సచివాలయ కన్వీనర్ ఎన్.శ్యామల, పార్టీ నాయకులు గోళ్ళ వెంకటేశ్వరరావు, అశోక్, గోపాలకృష్ణ, ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ సాగరరాణి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యాంధ్ర కోసం ఆడుదాం..

మొవ్వ: ఆరోగ్యాంధ్రకోసం 'ఆడుదాం ఆంధ్రా' పోటీలను పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ప్రారంభించారు. మంగళవారం మొవ్వ గ్రామంలోని శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ పోటీలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఎంపీడీవో జీ సుధాప్రవీణ్ క్రీడాకారులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం స్పోర్ట్స్ ఆంబాసిడర్స్ అయిన జీ భార్గవి, బి.లక్ష్మణ కుమార్‌లను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించారు. జెడ్పీటీసీ రాజులపాటి పార్వతి, గ్రామ సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు, తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్, పార్టీ మండలాధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు, సమ్మెట ఆంజనేయులు, పార్టీ నాయకులు కార్యకర్తలు, క్రీడా కారులు, సచివాలయ, వలంటీర్లు పాల్గొన్నారు.



పామర్రులో పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ అశోక్‌కుమార్, జెడ్పీటీసీ స్వరూపరాణి



గుడ్లవల్లేరులో కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు



హనుమంతపురంలో కబడ్డీ ఆడుతున్న శొంఠి, మస్తాన్‌రావు, మహేష్, రాంబాబు



క్రీడాజ్యోతి వెలిగించి క్రీడలు ప్రారంభిస్తున్న ప్రజా ప్రతినిధులు

గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం

గుడివాడ టౌన్(నందివాడ): నందివాడలోని జెడ్పీ హైస్కూల్‌లో అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆడుదాం ఆంధ్రా క్రీడలను ఎంపీపీ పెయ్యల ఆదాం ప్రారంభించారు. తహసీల్దార్ వి.భవన్నారాయణ, ఎంపీడీఓ వీఎస్ నాగేశ్వరరావు, ఈఓపీఆర్డీ జి.శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ సరెళ్ల రత్నకుమారి, వైస్ ఎంపీపీలు పూడి సుధాకరరావు, జయరాజు, వైఎస్సార్ సీపీ నాయకులు కె.కుమార్‌రెడ్డి, ఎం.కృష్ణారెడ్డి, ఎస్. నాగేశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడలపై ఆసక్తి పెంచడమే లక్ష్యం



గుడివాడలో క్రికెట్ ఆడుతున్న ఆర్డీఓ పద్మావతి

గుడివాడ టౌన్: స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో 'ఆడుదాం ఆంధ్రా' పోటీలు ప్రారంభమయ్యాయి. ఆర్డీఓ పి.పద్మావతి తొలుత జాతీయ జెండా, బెలూన్లు ప్రారంభ సూచకంగా ఎగురవేశారు. అనంతరం క్రికెట్ ఆడి ఆటలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రారంభించడం వెనుక గొప్ప పరమార్ధం దాగివుందన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రజల్లో క్రీడలపట్ల ఆసక్తి పెంపొందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ, డీఎస్పీ శ్రీకాంత్, వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, జిల్లా అధికార ప్రతినిధి ఎంవీ నారాయణరెడ్డి, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, సీనియర్ నాయకులు పాలేటి చంటి, జోగా నాగేశ్వరరావు, దారం ఏడుకొండలు, తోట శివాజీ, ఖోఖో జాతీయ క్రీడాకారిణి కుమారి, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.



తోట్లవల్లూరులో పోటీలు ప్రారంభిస్తున్న ఎంపీపీ రాజామణి, జెడ్పీటీసీ రామ్మోహన్‌రెడ్డి



యలమర్రులో పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ గోగం సురేష్, ఎస్ఐ నాగకల్యాణి

కలిదిండి: స్థానిక ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలను ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్)ప్రారంభించారు. ఎమ్మెల్యే డీఎన్నార్ కబడ్డీ ఆడి క్రీడాకారులను ఉత్సాహపర్చారు. కార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, జెడ్పీటీసీ బి.సత్యవతి, వైస్ ఎంపీపీలు కూసంపూడి కనక దుర్గారాణి, కట్టా నాగలక్ష్మి, పీఏసీఎస్ అధ్యక్షుడు వడుపు రామారావు, సర్పంచ్‌లు మసిముక్కుల మారుతి ప్రసన్న, సాన మీనా సరస్వతి, బత్తిన ఉమా మహేశ్వరరావు, మహదేవ్ విజయ బాబు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

ముదినేపల్లి రూరల్: స్థానిక జెడ్పీ హైస్కూల్లో క్రీడాపోటీలను వారు మంగళవారం ఎంపీడీవో పీ మల్లీశ్వరి, ముదినేపల్లి సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ ప్రారంభించారు. ఎంఈఓ కె నరేష్‌కుమార్ స్థానిక నాయకులు పాల్గొన్నారు. చిగురుకోట జెడ్పీహైస్కూల్లో ఈ పోటీలను వైఎస్సార్ సీపీ నాయకుడు కోమటి విష్ణువర్ధన్, ప్రారంభించారు.

క్రీడా స్ఫూర్తి ఉండాలి



మోటూరులో పోటీలను ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్‌పర్సన్, ఎంపీపీ, జెడ్పీటీసీలు

గుడివాడరూరల్: క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో వ్యవహరించాలని గుడివాడ మార్కెట్‌యార్డ్ చైర్‌పర్సన్ మట్టా నాగమణివిక్టర్ పేర్కొన్నారు. 'ఆడుదాం ఆంధ్రా' పోటీలను మండలంలోని మోటూరు జెడ్పీ హైస్కూల్, చౌటపల్లి జెడ్పీ హైస్కూళ్లల్లో ఎంపీపీ గద్దే పుష్పరాణి, జెడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణ, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్‌లతో కలసి ఏఎంసీ చైర్‌పర్సన్ మంగళవారం ప్రారంభించారు. తొలుత జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం క్రీడా జ్యోతిని జాతీయ వెయిట్ లిఫ్టర్ కగ్గా శిరోమణికి ఏఎంసీ చైర్‌పర్సన్ అందజేస్తూ క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఏఎంసీ చైర్‌పర్సన్, ఎంపీపీ, జెడ్పీటీసీలు కొద్దిసేపు ఆటలు ఆడారు. ఎంపీడీవో అనగాని వెంకటరమణ, తహసీల్దార్ కె.ఆంజనేయులు, వైస్ ఎంపీపీ భట్టు నాగమల్లేశ్వరి, మోటూరు, చౌటపల్లి, నూజెళ్ల, సిద్ధాంతం, శేరీదింటకుర్రు గ్రామాల సర్పంచ్‌లు కొర్రగంటి పద్మ, వెలగలేటి రమ్య, పఠాన్ గౌస్లా, విస్సా కృష్ణమూర్తి, మేడేపల్లి అదృష్టకుమారి, మోటూరు, గుంటాకోడూరు పీఏసీఎస్‌ల అధ్యక్షులు ఇమ్మడి అశోక్‌కుమార్, ఏలేటి ఆంజనేయులు, మండల ఎస్ఐ శ్రీనివాసమూర్తి, వైఎస్సార్‌సీపీ నాయకులు గద్దే వెంకటరామాంజనేయులు(రాము), అధికారులు పాల్గొన్నారు.

రంగా ఆశయ సాధనకు కృషి చేయాలి



ఆటపాకలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్, నాయకులు



మంటాడలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



గుడివాడలో రంగా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పామర్రు: బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం తన ప్రాణాన్ని సైతం త్యాగం చేసిన వ్యక్తి వంగవీటి మోహనరంగా అని, ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో రంగా వర్ధంతి మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగా చిత్రపటానికి, దివంగత నేత వైఎస్సార్ విగ్రహాలకు ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పాత తరానికి నమ్మకం, ఈ తరానికి ఆదర్శం, రేపటి తరానికి మార్గదర్శిగా రంగా ఉంటారని అన్నారు. రంగా ఆశయాలను నెరవేర్చే విధంగా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, జెడ్పీటీసీ కె.స్వరూపరాణి, వైస్‌ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఎంపీటీసీ తాడిశెట్టి శ్రీనివాసరావు, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ హస్మతుల్లా, గ్రామ సర్పంచి కె.కస్తూరి, ఉప సర్పంచి డి.బాలవెంకటేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కాకర్ల వెంకటేశ్వరరావు, పెయ్యల రాజు, కాకర్ల శివయ్య, కాకర్ల శ్రీనివాసరావు, ఏ శ్రీహరి, కె.పెదవెంకటరెడ్డి, ఎస్.సింహాచలం, బి.అప్పిరెడ్డి, మురాల దామోదరరావు, శీతాల వెంకటరమణ, వినాయకరావు, కె.నరసింహారావు, రాంబాబు పాల్గొన్నారు. రాపర్ల గ్రామంలో రంగా విగ్రహానికి వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కాకర్ల వెంకటేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. నెమ్మలూరు గ్రామంలోని ఎంపీ రంగా విగ్రహానికి ఎంపీపీ దాసరి అశోక్ కుమార్ పూలమాలలు వేసి నివాలులర్పించారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ పలి కొండ రత్నకుమారి, సర్పంచ్ గోపాలం, స్థానికులు సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

మండవల్లి: మండవల్లి సెంటర్‌లో దివంగత వంగవీటి మోహనరంగా వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) మంగళవారం పాల్గొన్నారు. రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నసమారాధనను డీఎన్నార్ ప్రారంభించారు. మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, జనసేన నాయకులు బీవీ రావు, కొడాలి వినోద్ తదితరులు రంగా విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్(రాము), ఏఎంసీ చైర్మన్ చేబోయిన వీర్రాజు, మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బి.యేసోబురాజు, సర్పంచ్ మెండా ఝాన్సీ, సూదాబత్తు విజయ్‌కుమార్, సొసైటీ అధ్యక్షుడు బి.గోకర్ణయాదవ్, దూసనపూడి నాంచారయ్య, బావిశెట్టి స్వామి, కొల్లా కృష్ణ, గుడివాడ బాలాజీ, గుడివాడ బాబీ పాల్గొన్నారు.

పమిడిముక్కల: రంగా ఆశయ సాధనకు పాటుపడాలని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ తెలిపారు. మంటాడ గ్రామంలో పార్టీ నాయకులు యేనుగ మస్తాన్‌రావు ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా వర్ధంతి మంగళవారం నిర్వహించారు. సెంటర్‌లోని రంగా విగ్రహానికి ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పూలమాలేసి నివాళులర్పించారు. వేల్పూరులో పార్టీ నాయకులు తిరుమలశెట్టి బోసుబాబు ఆధ్వర్యంలో రంగా వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిల్‌కుమార్ పాల్గొన్నారు. పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.
జిల్లా కాపునాడు అధ్యక్షుడు దాసు శ్రీనివాసరావు, సర్పంచ్ జంపాన ధనలక్ష్మి, ఎంపీటీసీలు మేరుగ లక్ష్మి, కూచిపూడి శ్రీలక్ష్మి, రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంభపు రాంబాబు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీలు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, మండల పార్టీ అధ్యక్షుడు యలమంచిలి గణేష్, పార్టీ నాయకులు యేనుగ మస్తాన్‌రావు, కోడెబోయిన కోటేశ్వరరావు, అరిగే హేమంత్, యేనుగ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని తాడంకి, ధూళిపూడిపాలెం, ఐనపూరు, కృష్ణాపురం, అమీనాపురం గ్రామాల్లో వర్ధంతి కార్యక్రమాల్లో పార్టీ నాయకులు మస్తాన్‌రావు పేదలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు.

వృద్ధులకు వస్త్రాలు పంపిణీ

కైకలూరు: దివంగత వంగవీటి మోహనరంగా కులాలు, మతాలు, పార్టీలకు అతీతంగా పేదలకు సాయమందించారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. కైకలూరు గాంధీ బొమ్మ సెంటర్, ఆటపాక గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని వంగవీటి రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.
వృద్ధులకు వస్త్రాలు పంపిణీ చేశారు. ఎంపీపీ కృష్ణ, సర్పంచ్ దానం మేరీ నవరత్న కుమారి, ఎంపీటీసీ మంగినేని రామకృష్ణ, అద్దంకి శ్రీనివాసరావు, కాళ్లపాలెం బుజ్జి, నిమ్మల సాయి, బావిశెట్టి నాగేశ్వరరావు, జక్కా శివాజీ, బొప్పన శివకుమార్, తోట మహేష్, కన్నా రమేష్, కన్నా సాంబశివరావు, సమయం ఆంజనేయులు, పేటేటి భాస్కరరావు, దొండపాటి శివకుమార్, అక్కల రామకోటేశ్వరరావు, మానికొండ సత్యనారాయణ, ఉండ్రమట్ల ఏసుకుమార్, నిమ్మల శ్రీనివాస్, సింగంశెట్టి రాము, ముక్కెళ్ళ పెద్దిరాజులు, వేల్పూరి చంద్రయ్య, కన్నా మునలయ్య పాల్గొన్నారు.

వీఎం రంగాకు ఘన నివాళి

గుడివాడ టౌన్: దివంగత ఎమ్మెల్యే వంగవీటి మోహన్ రంగా వర్ధంతి మంగళవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నిర్వహించారు. పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, జిల్లా అధికార ప్రతినిధి ఎంవీ నారాయణ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, కార్యదర్శి చింతల భాస్కరరావు, మాదాసు వెంకటలక్ష్మీకుమారి, వీరిశెట్టి నరసింహారావు, వంగలపూడి కనకబాబు, షేక్ సయ్యద్, షేక్ బాజీ, రేమల్లి నీలాకాంత్, నయనవరపు శేషుబాబు, ఎ.కృష్ణమోహన్, కె.ఆంజనేయ ప్రసాదు, జోగా నాగేశ్వరరావు, కె.శ్రీనివాసు, అల్లం రామ్మోహన్, మామిళ్ల ఎలీషా, అత్తాటి సాల్మన్, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీని మళ్లీ ఆశీర్వదించండి

- పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్
- కంచర్లవానిపురంలో గడప గడపకు మన ప్రభుత్వం



పామర్రులో పథకాల కరపత్రాలను అందిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

పామర్రు: రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలంటే మరొక సారి వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. పామర్రు సచివాలయం-1 పరిధిలోని కంచర్లవానిపురంలో ఎమ్మెల్యే మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి సంక్షేమ కార్యక్రమాలను వారికి వివరించారు. అనంతరం వారి సమస్యలను తెలుసుకుని, పరిష్కారానికై ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా సీఎం జగన్ మోహన్‌రెడ్డి నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు. ఇటువంటి ప్రభుత్వానికి మరలా ప్రజలు అవకాశం కల్పించి సంక్షేమ పాలన కొనసాగించేలా ఆశీర్వదించాలని అన్నారు. సంక్షేమ పాలన అందిస్తున్న ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శించడం తగదన్నారు. ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, సర్పంచ్ కస్తూరి, ఉప సర్పంచ్ బాల వెంకటేశ్వర రెడ్డి, ఎంపీటీసీలు నందిపాటి బేబి శాలినీ, తాడిశెట్టి శ్రీనివాసరావు, కో ఆప్షన్ సభ్యులు హస్మతుల్లా, ఏఎంసీ డైరెక్టర్‌లు కె.పెద వెంకటరెడ్డి, సజ్జా సుబ్రమణ్యం, పార్టీ నాయకులు నందిపు నాంచారయ్య, దాసి మల్లి ఖార్జునరావు, చిన్నం శ్రీను, కాకి కిరణ్, దాసి అశోక్, బురదగుంట వెంకటేశ్వరరావు, తలారి వెంకటేశ్వరరావు, తహసీల్దార్ వీవీ భరత్‌రెడ్డి, ఎంపీడీవో వై.రామకృష్ణ గ్రామ కార్యదర్శి సలీం పాల్గొన్నారు.

పౌరాణిక పద్య నాటకాలు సజీవం

ముదినేపల్లి రూరల్: పౌరాణిక పద్య నాటకాలు తెలుగు వారి గుండెల్లో ఎల్లప్పుడూ సజీవంగా ఉంటాయని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్లోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి ఉత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి సత్యహరిశ్చంద్ర నాటకాన్ని ప్రదర్శించారు. ఈ నాటకంలో విశ్వామిత్ర పాత్రధారి సలాది నాగ మల్లికార్జునరావును ఎస్వీ రంగారావు పురస్కారంతో ఎంపీపీ సత్కరించారు. ప్రముఖ రంగస్థల నటుడు హరిశ్చంద్ర పాత్రధారి డీవీ సుబ్బారావు మాట్లాడుతూ పౌరాణిక నాటకాలు సజీవంగా ఉండేందుకు రంగస్థల కళాకారులు కృషి చేయాలన్నారు. సన్మాన గ్రహీత మల్లికార్జునరావును సత్కరించారు. నాటక సమర్పకులు దొడ్డకూరి శ్రీసాయిబాబు, కోరుకొల్లు నాని, కరేటి గోవిందరాజులు, బుసనబోయిన ఆంజనేయులు, రంగిశెట్టి కొండ, గణేషుల సురేష్, ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.